## యువ విభాగము - దివ్య దర్పణ్ గ్రూపు

## అక్టోబరు, 2014 మాసమునకు పురుషార్థం పాయింట్లు

**అక్టోబరు మాసమునకు చార్టు :**

లక్ష్యము – ఆత్మ అభిమాని స్థితితో సంపూర్ణ పవిత్రత వైపుకు.

ఆత్మలమైన మనము ఈ ధరిత్రికి చైతన్య సితారలము. మన వలనే ఈ ప్రపంచానికి వెలుగు వస్తుంది. మనలో జ్ఞానము మరియు పవిత్రతల ప్రకాశము ఉంది. జ్ఞానాన్ని ప్రకాశము అని చెప్తారు, అలాగే పవిత్రత యొక్క పరిశీలన కూడా ప్రకాశం ఆధారంగానే ఉంటుంది. మనం శూద్రుల నుండి బ్రాహ్మణులుగా, బ్రాహ్మణులనుండి దేవతలుగా అవుతున్నాము. ఎప్పుడైనా మనుషులగానే ఉంటాము, కానీ చరిత్రలో, అనగా పవిత్రతలో తేడా ఉంటుంది. పవిత్రత నష్టం అయినప్పుడు మనం శూద్రులుగా అవుతాము, పవిత్రత ధారణ మనల్ని బ్రాహ్మణులుగా చేస్తుంది మరియు పవిత్రత యొక్క సంపూర్ణత మనల్ని దేవతగా చేస్తుంది. పవిత్రతను ధారణ చేయడం మన ధర్మము, కర్మ, నైతిక బాధ్యత, సహయోగము, సహకారము… మన రియాల్టీ, రాయల్టీ మరియు పర్సనాలిటీ పవిత్రత. పవిత్రతను ధారణ చేసుకోవడానికి మూలాధారము – ఆత్మ అభిమాని స్థితి. ఆత్మ స్మృతి మరియు అనుభూతి లేనిదే పవిత్రులుగా అవ్వడం అసంభవము.

మరి రండి! మనం, నిరంతరం ఆత్మ అభిమాని స్థితిని అభ్యాసం చేసి పవిత్రత అనే ఈ మహా వ్రతాన్ని పాటిద్దాము మరియు మన అఖండ స్వరాజ్యాన్ని స్థాపన చేద్దాము.

**విధి:**

| వారము | దివ్య దర్పణ్ యొక్క పురుషార్థము |
|---|---|
| మొదటి | అరగంట అభ్యాసము – నేను పవిత్ర స్వరూప ఆత్మను. |
| రెండవ | ఒక గంట అభ్యాసము – నేను ఆత్మను పవిత్రతా సూర్యుడిని. |
| మూడవ | రెండు గంటల అభ్యాసము – నేను ఆత్మను పవిత్ర ఫరిశ్తాను. |
| నాల్గవ | నాలుగు గంటల అభ్యాసము – నేను పవిత్ర దేవి/దేవతను. |

ప్రతి వారానికి ఏ లక్ష్యమైతే ఇవ్వబడిందో దాని గురించి నడుస్తూ – తిరుగుతూ, కార్యం చేస్తూ అభ్యాసము మరియు చింతన చెయ్యండి. దాని గురించి కనీసం 10 లైన్లు వ్రాయండి. ఎంత శాతం నేను ఆత్మ అభిమానిగా అయ్యి పవిత్రతను ధారణ చేసాను అని రోజూ రాత్రి పరిశీలించుకోవాలి.

❖ ప్రత్యేకమైన యాక్టివిటీ: మాసములోని మొదటి ఆదివారము యువకులు మరియు దివ్య దర్పణ్ చార్టును నింపే సోదర సోదరీలందరికీ వర్క్‌షాప్ పెట్టండి. వారందరినీ గ్రూపులుగా చేసి ఈ క్రింది ప్రశ్నలను చింతన కోసం ఇవ్వండి:

1. పవిత్రత అంటే ఏమిటి?
2. అందుకోసం ఆత్మ అభిమాని యొక్క ధారణలు ఎందుకు అవసరము?
3. దానివలన కలిగే లాభాలు మరియు ప్రాప్తులు ఏమిటి?
4. యాక్షన్ ప్లాన్ తయారు చెయ్యండి.

❖ **ఫ్రేమ్‌బుక్‌లో పైన నాలుగు వరుసలలో ఈ క్రింద ఇచ్చిన పాయింట్లను వ్రాసుకుని వాటి పరిణామమును ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు వ్రాసుకోవాలి:**

| | |
|---|---|
| 1. గుడ్‌మార్నింగ్ - 3.30 | 2. అమృతవేళ - 3.30 నుండి 4.45వరకు, బాబా గదిలో |
| 3. వ్యాయామము/ఉదయపు నడక - చేసాను | 4. ట్రాఫిక్ కంట్రోల్ - 5 |
| 5. మురళి క్లాసు - క్లాసులో విన్నాను | 6. అవ్యక్త మురళి చదివానా - చదివాను |
| 7. స్వమాన స్మృతి - చాలా బాగుంది | 8. సాయం సంధ్యా యోగము - చేసాను |
| 9. పవిత్రత - 50% | 10. గుడ్ నైట్ - రా॥ 9.30 |

❖ ఈ మాసము మనం విశేషంగా క్రింద ఇచ్చిన రెండు మర్యాదల కంకణాన్ని ధరిద్దాము:

1. పవిత్రత యొక్క ఉన్నతతత్వం నుండి క్రిందకు తీసుకువచ్చే ఏ విషయాన్నీ మాట్లాడను.
2. ఏకవ్రత వ్రతాన్ని పాటిస్తాను.

- **అభ్యాసము:** ప్రతి గంటకు ఒకసారి తమ అనాది పవిత్ర స్వరూపాన్ని గుర్తు తెచ్చుకోండి.
- దివ్య దర్పణ్‌లోని విశేష అభ్యాసంతో పాటు ఫ్రేమ్ బుక్‌లో ఈనాటి మురళి తర్వాత కనీసం 21 సార్లు ఈనాటి స్వమానాన్ని వ్రాయాలి లేక దాని గురించి చింతన చేసి 10 పాయింట్లు వ్రాయాలి, దానికి సంబంధించి ఏదైనా అనుభవం ఉంటే దానిని తప్పక వ్రాయాలి.

❖ ప్రతి మాసములోని ప్రథమ వారంలో ఈ క్రింద ఇచ్చిన పోస్ట్‌కార్డును వ్రాసి మహదేవనగర్, యువ విభాగ కార్యాలయానికి పంపగలరు. ఒకవేళ మీరు మర్యాదా పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకుంటే పోస్ట్‌కార్డుపై తప్పక వ్రాసి పంపండి :-

పేరు:__________ సెంటరు పేరు:_________ DiDarNo:_______

| | |
|---|---|
| గుడ్ మార్నింగ్ - 90% | అమృతవేళ-75% |
| వ్యాయామము/ఉదయపు నడక - 80% | ట్రాఫిక్ కంట్రోల్ - 90% |
| మురళి క్లాసు - 90% | సాయం సంధ్యా యోగము - 80% |
| స్వమాన స్మృతి - 75% | అవ్యక్త మురళి చదివానా - 80% |
| పవిత్రత - 50% | గుడ్ నైట్ - 95% |

చార్టు - OK లేక ~~OK~~ __________ టీచరు సంతకం

నేను మర్యాద పురుషోత్తమ గ్రూపులో చేరదల్చుకున్నాను.

Phone No: (079) 26444415, 26460944 Email: bkyouthwing@gmail.com Website: www.bkyouth.org